# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 151 | వరంగల్ | శుక్రవారం, 27 ఫిబ్రవరి 2026 | పేజీలు : 02





## విద్యా చరిత్రలో కొత్త అధ్యాయం

- ఒకేసారి 50 కంప్యూటర్ల వితరణ

2 లో





## బాధ్యతల స్వీకరణ

బదిలీల్లో భాగంగా జనగామ జిల్లా కలెక్టర్‌గా వచ్చిన సందీప్ కుమార్ ఝా గురువారం మధ్యాహ్నం బాధ్యతల స్వీకరించారు. అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్గా డాక్టర్ స్నేహ శబరిష్ కూడా బాధ్యతలు స్వీకరించారు.



## అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి : కడియం

2

## జోరుగా ఇటుక మట్టి దందా!



**పాలకుర్తి వాణి, పెద్దవంగర:** పోచంపల్లి శివారు చెరువుల్లో అక్రమ మట్టి దందా జోరుగా సాగుతుంది. ఇటుక తయారీకి అవసరమయ్యే చెరువుల్లో లభించే నల్లరేగడి మట్టిని బట్టీల యజమానులు తరలించుకుపోతున్నారు. ఎవరి అండదండలతో తరలించుకు పోతున్నారనేది ప్రశ్నార్థకంగా మారింది. బట్టీల యజమాని చెరువు సంబంధిత అధికారులను మచ్చిక చేసుకొని ఈ దందాను యథేచ్ఛగా సాగిస్తునారా? అనేది తేలాల్సి ఉంది. నిబంధనలను తుంగలో తొక్కి, ప్రభుత్వ ఆదాయానికి పెద్దఎత్తున గండి కొడుతూ మట్టిని తోడేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇటుక బట్టీల యజమానుల పేరిట అనుమతులు తీసుకుని, అంతే మొత్తంలో రాయల్టీ చెల్లించి ఇటుక తయారీకి అవసరమయ్యే మట్టిని తరలించుకోవాలి . అయితే కోరిపల్లి శివారుకు చెందిన ఓ ఇటుక బట్టీ యజమాని ఎటువంటి రెవెన్యూ అనుమతులు గాని గ్రామపంచాయతీ అనుమతులు గాని లేకుండా 600 ట్రిప్పుల మట్టిని నిబంధనలకు విరుద్ధంగా స్థానికుల సహాయంతో తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**చర్యలు తీసుకోవాలి**

పోచంపల్లి శివారు ఎర్రకుంట చెరువులో అర్ధరాత్రి అందరూ నిద్రిస్తున్న సమయంలో అక్రమంగా 600 ట్రిప్పుల మట్టిని తరలించిన ఇటుక బట్టి యజమాని పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోచంపల్లి సర్పంచ్ కందూరు వెంకన్న తెలిపారు. వార్డు సభ్యులతో కలిసి రెవెన్యూ అధికారులకు సైతం ఆయన ఫిర్యాదు చేశారు.


WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





# అధికారులు బాధ్యతగా పనిచేయాలి

■ **స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**(ధీరావత్ శ్రీను నాయక్, సీనియర్ జర్నలిస్టు)**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా అధికారులు బాధ్యత యుతంగా పని చేయాలని స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఇరిగేషన్ అంశాల మీద సంబంధిత అధికారులతో కలెక్టర్, శాసనసభ్యులు గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫెరెన్స్ హాల్ లో రివ్యూ నిర్వహించారు. కడియం శ్రీహరి మాట్లాడుతూ.. ఇందిరమ్మ



ఇండ్ల గ్రౌండింగ్ లో జనగామ జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో నిలవడం, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఉమ్మడి జిల్లాలో మొదటి స్థానంలో నిలవడం పట్ల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అధికారులకు అభినందనలు తెలిపారు. ఏప్రిల్ లో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు వచ్చే అవకాశం ఉందని మళ్ళీ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు అవుతాయన్నారు. మార్చి 15 న ఆర్డీవోలు, తహసీల్దార్లతో సమీక్షా సమావేశం ఉంటుందని ఈ సమావేశానికి పూర్తి స్థాయి వివరాలతో హాజరు కావాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో అధికారుల పర్యవేక్షణ మరింత మెరుగవ్వలన్నారు. మంజూరు అయిన ప్రతీ ఇల్లు నిర్మాణ దశకి వెళ్లాలన్నారు. జనగామ జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో జిల్లాను మొదటి స్థానం నిలపడానికి విశేష కృషి చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ లకి శాసనసభ్యులు అభినందన లు తెలిపారు.




# విద్యా చరిత్రలో సరికొత్త అధ్యాయం

■ **ఒకేసారి 50 కంప్యూటర్ల వితరణ**

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి :** విద్యా వ్యవస్థలో నేడు ఒక స్వర్ణ అక్షర లిఖిత ఘట్టం ఆవిష్కృతమైంది. మాతృభూమిపై మమకారంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల రేపటి ఉజ్వల భవిష్యత్తు కోసం Infosys Foundation ప్రాజెక్ట్ మేనేజర్ రాపాక స్వాతి, CSR కోఆర్డినేటర్ నాగరాజు దంపతులు తమ ఉదారతను చాటుకున్నారు. వారి సౌజన్యంతో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు 50 కంప్యూటర్లను విరాళంగా అందజేసి, అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే మామిండ్ల యశస్వినీ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు జాన్సీ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు కంప్యూటర్లను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని, నేడు అంతర్జాతీయ స్థాయి సంస్థల్లో అత్యున్నత పదవుల్లో ఉన్న వ్యక్తులు, తిరిగి తమ చదువుల తల్లి రుణం తీర్చుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. నేటి డిజిటల్ యుగంలో ఈ 50 కంప్యూటర్లు మన మండల విద్యార్థులను ప్రపంచంతో పోటీ పడేలా తీర్చి దిద్దుతాయి" అని కొనియాడారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. విద్యా వికాసానికి తోడ్పడిన రాపాక స్వాతినాగరాజు దంపతుల సేవా దృక్పథాన్ని కొనియాడుతూ వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న, మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నరసయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్, పాలకుర్తి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాయం శోభారాణి, చెన్నూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమేష్, ముత్తారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బుసరాజు అంజయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్ మునిగాల శ్రీనివాస్ విజయేందర్, ఎంఆర్సి సిబ్బంది తాడూరు రమేష్, కిషన్, సరేష్, అరుణ, ఇందిరా, మల్లేష్ మల్లికాంబ, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# తొర్రూరు చైర్మన్, వైస్ చైర్మన్లకు సత్కారం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** తొర్రూరు మున్సిపాలిటీ నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తూనం శ్రవణ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు మండల కాంగ్రెస్ నాయకులు. వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సోమా రజిని రాజశేఖర్ కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. AMC చైర్మన్ అనుమండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, మండల యువజన అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులను సన్మానించిన పూర్వ విద్యార్థులు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** 1994-95 ఎస్ఎస్సి బ్యాచ్ జడ్పీహెచ్ఎస్ పాలకుర్తి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ శాతపురం సర్పంచ్ లోనే శ్రీనివాసులు, విష్ణురు సర్పంచ్ బాలగాని రజిత యాకయ్యను నూతనంగా సర్పంచి అయిన సందర్భంగా సందర్భంగా 1994-95 జెడ్ పి ఎస్ ఎస్ పాలకుర్తి పూర్వ విద్యార్థులు ఘనంగా శాలువతో సన్మానించారు. సన్మానించిన వారిలో రఓబిసిఎల్ రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్ గౌడ్, ముత్తినేని సత్యం రాపాక నాగరాజు, పన్నీరు అంజయ్య, ఎండి జమాల్, కమ్మగాన్ని సునీత రమేష్ గౌడ్, మంజుల, నాగలక్ష్మి, ఎల్లారెడ్డి, రాపాక రమేష్, పుష్ప, శోభ, రమేష్, మధు, బాబు రెడ్డి, నరసింహ తదితరులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాశాఖలో అక్రమ డిప్యూటేషన్

■ **ఆరేళ్లుగా అక్కడే ఉంటున్న కీర్తి శ్రీధర్**

**పాలకుర్తి వాణి, జనగామ :** ఆరేళ్లుగా కీర్తి శ్రీధర్ ఎస్ జి టి ఉపాధ్యాయుడు జిల్లా విద్యా కార్యాలయంలో అక్రమంగా డెప్యూటేషన్లో కొనసాగుతున్నారని, అతడిని ఏ అధికారి పాఠశాలకు పంపించే సాహసం చేయకపోవడం విచారకరమని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం డి షరీఫ్, ఇప్ప రాంరెడ్డి తెలిపారు. కీర్తి శ్రీధర్ ఆగష్టు 2018 లో జిల్లా విద్యా కార్యాలయంలో డిప్యుటేషన్ పై ఏపిఒ గా బాధ్యతల్లో చేరినారని, అతని డిప్యూటేషన్ ఆగస్టు 2019 తో ముగిసి 6 సంవత్సరాల 6 నెలల కాలం గడిచిపోయిన ఐఎఎస్ అధికారులు జిల్లా విద్యా శాఖాధి కారులుగా ఉన్న కూడా అతడిని పాఠశాలకు పంపించలేక పోతున్నారన్నారు. డిప్యూటేషన్ కాలం ముగిసిన ఉపాధ్యాయులను పాఠశాలకు పంపించాలని పాఠశాల విద్యా సంచాలకుల, ప్రభుత్వ విద్యా కార్యదర్శి ఉత్తర్వులను(సర్క్యులర్ మెమో నం 1010/సర్వీస్ II/A1/2025 తేది 12.03.2025) జిల్లా విద్యాధికారులు అమలుచేయడం లేదన్నారు.



# జ్యూట్ బ్యాగ్ తయారీపై 30 రోజుల శిక్షణ

**జనగామ, పాలకుర్తి వాణి:** జిల్లా కేంద్రంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో MSME DFO ఆధ్వర్యంలో 30 రోజుల పాటు జ్యూట్ బ్యాగ్ తయారీపై ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అభ్యర్థులకు శిక్షణ పూర్తి చేసిన అనంతరం సర్టిఫికేట్లను ఘనంగా పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా దశరథ్ (AD, MSME DFO), మూర్తి (లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్), హర్షవర్ధన్ (PD, MEPMA), EDC మేనేజర్ సతీష్ , జ్యూట్ బ్యాగ్ NGO ప్రతినిధి వరలక్ష్మి మరియు ట్రైనర్ వసంత హాజరయ్యారు. అధికారులు మాట్లాడుతూ, పర్యావరణానికి హితమైన జ్యూట్ బ్యాగ్ తయారీపై ఇలాంటి నైపుణ్య శిక్షణలు యువత మరియు మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను పెంచుతాయని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంలో జ్యూట్ ఉత్పత్తుల పాత్ర ఎంతో కీలకమని, భవిష్యత్తులో జ్యూట్ ఆధారిత ఉత్పత్తులకు మంచి మార్కెట్ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341